క్లుప్తంగా

జాతీయ లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోవాలి

భీమవరం: భీమవరంలోని కోర్టుల్లో శనివారం నిర్వహించే జాతీయ లోక్ అదాలత్‌ను కక్షిదారులు సద్వినియోగం చేసుకోవాలని భీమవరం మండల న్యాయ సేవాధికార సంస్థ చైర్‌పర్సన్, 3వ అదనపు జిల్లా న్యాయమూర్తి పి. శ్రీసత్యాదేవి తెలిపారు. జాతీయ లోక్‌అదాలత్‌కు న్యాయవాదులు, పోలీస్ అధికారులు సహకరించాలన్నారు. అన్ని క్రిమినల్ కేసులు, మోటార్ వాహన ప్రమాద బీమాకు సంబంధించిన కేసులు, సివిల్ తగాదాలు, కుటుంబ తగాదాలను ఉభయ కక్షిదారులను సమన్వయ పర్చి రాజీ చేయాలన్నారు.

ఫార్మాసిస్ట్ గ్రేడ్-2 పోస్టుల అభ్యంతరాల స్వీకరణ

భీమవరం (ప్రకాశంచౌక్): కాంట్రాక్ట్ పద్ధతిలో ఫార్మాసిస్ట్ గ్రేడ్-2 పోస్టులకు దరఖాస్తులు స్వీకరించామని వైద్యాధికారులు ఒక ప్రకటనలో తెలిపారు. దరఖాస్తులు పరిశీలించి ప్రావిజనల్ మెరిట్ లిస్ట్ జోన్-2 పరిధిలోని ఆయా జిల్లాల వెబ్‌సైట్లలో ఉంచనున్నారు. 15వ తేది నుంచి 18వ తేది వరకూ జాబితాపై అభ్యంతరాలు స్వీకరిస్తామని తెలిపారు.

చికిత్స పొందుతూ మహిళ మృతి

భీమవరం: భీమవరం వన్‌టౌన్ చినరంగనిపాలెంకు చెందిన వి.ప్రశాంతి (26) చికిత్స పొందుతూ మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు. మృతురాలి భర్త మద్యానికి బానిసై వేధిస్తుండడంతో మనస్థాపానికి గురై ఈనెల 14వ తేదిన ఉరి వేసుకుందన్నారు. చికిత్స నిమిత్తం భీమవరం ప్రభుత్వాస్పత్రికి, పట్టణంలోని ప్రవేటు ఆసుపత్రికి తీసుకువెళ్లారు. అక్కడి నుంచి గుంటూరు తీసుకువెళ్లగా చికిత్స పొందుతూ మృతి చెందినట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు. ఎస్ఐ ఎం. వెంకటేశ్వరరావు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామన్నారు.

ఈ-ఆటోలు ప్రారంభం

ఆకివీడు: ఈ-ఆటోల ద్వారా కాలుష్య రహిత వాతావరణం ఏర్పడేందుకు, వ్యయం తక్కువ అయ్యే విధంగా స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ సరఫరా చేసిన ఆటోలను డీసీసీబీ చైర్మన్ పీవీఎల్. నర్సింహారాజు గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నగర పంచాయతీ పరిధిలో తడి పొడి చెత్త తొలగించేందుకు స్వచ్ఛ ఆంధ్రప్రదేశ్ ఈ ఆటోల్ని రూపొందించిందన్నారు. వీటిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. రూ. 20.55 లక్షల వ్యయంతో ఐదు ఆటోలను నగర పంచాయతీకి సరఫరా చేశారని, మొత్తం సొమ్మును వాయిదాల పద్ధతిలో నగర పంచాయతీ చెల్లిస్తుందని చైర్‌పర్సన్ జామి హైమావతి చెప్పారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు, నాయకులు, కమిషనర్ జీ.కృష్ణమోహన్ పాల్గొన్నారు.

ప్రతి ఒక్కరూ ఓటు హక్కు వినియోగించుకోవాలి

భీమవరం (ప్రకాశం చౌక్): వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో ప్రతి ఒక్కరూ సామాజిక బాధ్యతగా ఓటు హక్కు వినియోగించుకోవాలని ప్రముఖ డెంటిస్ట్ డాక్టర్ గౌతమ్ కోరారు. శుక్రవారం భీమవరంలో జరిగిన విలేకరుల సమావేశంలో డాక్టర్ గౌతమ్ మాట్లాడుతూ 2019లో జరిగిన ఎన్నికల్లో భీమవరం నియోజవర్గంలో ఓటు హక్కు వినియోగించుకోని వారి సంఖ్య పెద్ద సంఖ్యలో ఉందన్నారు. వచ్చే ఎన్నికలలో ఆ పరిస్థితి లేకుండా అందరూ ఓటు హక్కును బాధ్యతగా వినియోగించుకోవాలని కోరారు. ఓటు ప్రాముఖ్యతపై పట్టణంలో అన్ని వర్గాల వారిని కలిసి అవగాహన కల్పిస్తూ ప్రచారం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో డెంటల్ ఆస్పత్రి సిబ్బంది పాల్గొన్నారు.

చంద్రబాబు కూటమికి పరాజయం తప్పదు



సమావేశంలో మాట్లాడుతున్న మంగరాజు

భీమవరం: రానున్న ఎన్నికల్లో టీడీపీ, జనసేన కూటమికి ఘోర పరాజయం తప్పదని మాల మహానాడు జాతీయ అధ్యక్షుడు, జిల్లా ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యుడు చీకటిమల్లి మంగరాజు స్పష్టం చేశారు. శుక్రవారం భీమవరంలో ఆయన విలేకర్లతో మాట్లాడారు. 14 ఏళ్లు సీఎంగా చేసిన చంద్రబాబునాయుడు ఎస్సీల మధ్య చిచ్చుపెట్టి వారి ఐక్యతను దెబ్బ కొట్టారని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో ముఖ్యమంత్రిగా అధికారం చేపట్టిన వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలకు అన్ని రంగాల్లో అధిక ప్రాధాన్యత, ఇవ్వడమేగాక అగ్రవర్ణాలలోని పేదలకు సంక్షేమ పథకాలు అమలు చేయడంలో చెరగని ముద్రవేసుకున్నారని తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యుడు పి బాలకృష్ణ, అశోక్, సందీప్, రోహిత్ పాల్గొన్నారు.

అభివృద్ధి పథకాలపై ప్రచారం

వీరవాసరం: బడుగు బలహీన వర్గాల సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తున్న పార్టీ ఒక్క వైఎస్సార్ సీపీ మాత్రమేనని ఏఎంసీ చైర్మన్ కోటిపల్లి బాబు తెలిపారు. వీరవాసరం మండలంలోని అన్ని గ్రామాల్లోనూ వైఎస్సార్ సీపీ ప్రభుత్వ హయాంలో జరిగిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలతో కూడిన కరపత్రాలను శుక్రవారం ఇంటింటికి పంపిణీ చేశారు. గ్రామాల్లోని ప్రజాప్రతినిధులు, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, నాయకులు, బూత్ కన్వీనర్లు, గృహ సారథులు తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమ పాలనకు మద్దతివ్వండి

రాష్ట్ర ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్



బి.జి. పాలెంలో నూతన సచివాలయాన్ని ప్రారంభించి శిలాఫలకాన్ని ఆవిష్కరిస్తున్న ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్

వీరవాసరం: భీమవరం నియోజకవర్గాన్ని అభివృద్ధి బాటలో నడిపామని, ప్రజలు అభివృద్ధికి సంక్షేమానికి ఓటేయాలని రాష్ట్ర ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ పిలుపునిచ్చారు. వీరవాసరం మండలంలో పలు అభివృద్ధి కార్యక్రమాలను శుక్రవారం ఆయన ప్రారంభించారు. ముందుగా వీరవాసరం నుంచి వడ్డిగూడెం వరకు రూ.80 లక్షలతో నిర్మించే బీటీ రోడ్డుకు ఆయన శంకుస్థాపన చేశారు. అనంతరం శివాలయం వద్ద రూ.15 లక్షల నిధులతో నిర్మించిన సీసీ రోడ్డును ఆయన ప్రారంభించారు. తదనంతరం వడ్డి గూడెం గ్రామంలో రూ.43.60 లక్షల నిధులతో నిర్మించిన నూతన గ్రామ సచివాలయ భవనాన్ని, బి.జీ పాలెం లో రూ.43.60 లక్షల నిధులతో నిర్మించిన నూతన గ్రామ సచివాలయ భవనాన్ని ఆయన ప్రారంభించి మీడియాతో మాట్లాడారు. 2019 నుంచి నేటి వరకు చూస్తే భీమవరం నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో రాష్ట్రస్థాయిలోనే ఆదర్శంగా తీర్చిదిద్దడం జరిగిందన్నారు. రెండు సంవత్సరాలు పాటు కరోనా ప్రభావం రాష్ట్ర ఆర్థిక పరిస్థితి పై తీవ్ర ప్రభావం చూపిందని అయినప్పటికీ కూడా ఎన్నికల్లో ఇచ్చిన హామీలను ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి పూర్తి స్థాయిలో అమలు చేశారని తెలిపారు. రాజకీయ వ్యవస్థ ఏర్పడిన తర్వాత ప్రజలకు ఇచ్చిన ఎన్నికల హామీలను గతంలో దేశవ్యాప్తంగా చూసిన ఏ ముఖ్యమంత్రి కూడా అమలు చేయలేకపోయారన్నారు. ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి మాత్రమే ఎన్నికల మేనిఫెస్టోను ఒక భవద్గీతలా, ఒక బైబిల్‌లా, ఒక ఖురాన్ గా భావించి మేనిఫెస్టోలో ఉన్న హామీలు అన్నింటినీ కూడా అమలు చేశారని అన్నారు. రాజకీయాల్లో విశ్వసనీయతకు నిలువుటద్దంగా ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి పనిచేస్తుంటే ప్రతి ఎన్నికలలో కూడా హామీల పేరుతో అబద్ధాలు మాట్లాడి అధికారంలోకి రావాలని చూసే చంద్రబాబు మరోసారి ప్రజలను నమ్మించడానికి అనేక హామీలను ఇస్తున్నారని అన్నారు. ప్రజలు చంద్రబాబు పట్ల, ఆయన కూటమి పట్ల అప్రమత్తంగా ఉండాలని ఆయన సూచించారు. అధికారంలోకి రావడానికి చంద్రబాబు, ఆయన కూటమి కలిసి నెరవేర్చని హామీలను మరోసారి ప్రజలకు ఇచ్చి ఓట్లు రాబట్టుకోవాలని చూస్తున్నారని, కాబట్టి ప్రజలు అభివృద్ధికి సంక్షేమానికి మాత్రమే ఓటు వేసి రాష్ట్ర ప్రగతికి, నియోజకవర్గ ప్రగతికి పాటుపడాలని అన్నారు. ప్రతి కుటుంబం కూడా ఆర్థికంగా బలోపేతం కావాలనే లక్ష్యంతో నవరత్న పథకాలను అమలు చేస్తున్న ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డికి రాష్ట్రంలో ప్రజల అండదండలు పూర్తిగా ఉన్నాయని అన్నారు. పార్టీ నాయకులు కార్యకర్తలు ప్రతి ఇంటికి వెళ్లి గత 58 నెలలుగా ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి అమలు చేసిన నవరత్న పథకాలను, చేసిన అభివృద్ధిని వివరించాలని అన్నారు. అనంతరం సచివాలయ భవనాల నిర్మాణానికి స్థలాలు దానం చేసిన దాతలను ఆయన ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ కోటిపల్లి బాల దుర్గా నాగమల్లేశ్వరరావు(బాబు) వ్యవసాయ సలహా మండలి చైర్మన్ గొలగాని సత్యనారాయణ ,జేసిఎస్ కన్వీనర్ మానుకొండ ప్రదీప్ కుమార్, వడ్డిగూడెం సర్పంచ్ సైదు శ్రీనివాసరావు, బలుసు గొయ్యలపాలెం సర్పంచ్ ఇళ్ల పూర్ణ బాల భారతి ,గూడూరి ఓంకారం, ఇళ్ల శ్రీనివాస్, సాగిరాజు వెంకట సీతారామరాజు ,కొట్టి కుటుంబ రావు, గెడ్డం భాస్కరరావు, తిరుమాని ఏడుకొండలు, పంజా జానకిరామయ్య, పంజా మంగతాయారు, బోను జోష్ణ దేవి, దాసరి మాణిక్యాలరావు ,కొమ్మని శ్రీనివాసరావు, పినిశెట్టి రామారావు, తదితరులు పాల్గొన్నారు.

సీఎం సహాయనిధి పేద ప్రజలకు వరం



పెదఅమిరంలో సీఎం రిలీఫ్ చెక్కులను పంపిణీ చేస్తున్న పీవీఎల్

కాళ్ల: సీఎం సహాయనిధి పేద రోగులకు ఒక వరం లాంటిదని డీసీసీబీ చైర్మన్ పీవీఎల్ నరసింహరాజు స్పష్టం చేశారు.కాళ్ల మండలం పెదఅమిరం గ్రామంలోని వైఎస్సార్ సీపీ క్యాంపు కార్యాలయం నందు ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఉండి నియోజకవర్గంలో పాలకోడేరు, ఉండి, కాళ్ల మండలం కోమటి గుంట, పెదఅమిరం, కోపల్లె మొత్తం 8 మందికి లబ్ధిదారులకు సుమారు రూ.5 లక్షల 15 వేల రూపాయల చెక్కులను పీవీఎల్ చేతులు మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

జగనన్నతోనే రాష్ట్రం ప్రగతి పథం

- ఆయన మళ్లీ ముఖ్యమంత్రి కావాలి
- ఆత్మీయ సమావేశంలో డీసీసీబీ చైర్మన్ పీవీఎల్



ఆత్మీయ సభలో డీసీసీబీ చైర్మన్ పీవీఎల్.నర్సింహరాజును సత్కరిస్తున్న వైఎస్సార్ సీపీ నాయకులు

ఆకివీడు: ఈ రాష్ట్రంలో ప్రజలందరికీ సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాలు అందించి మన కుటుంబాల్లో ఉన్న పేదరికాన్ని దూరం చేసిన ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డిని మళ్లీ అధికారంలోకి రావాలని డీసీసీబీ చైర్మన్ పీవీఎల్.నర్సింహరాజు చెప్పారు. మండలంలోని కుప్పనపూడి గ్రామంలో గ్రామ పార్టీ అధ్యక్షుడు మెంటే లక్ష్మణరావు ఆధ్వర్యంలో శుక్రవారం ఆత్మీయ సభ జరిగింది. సభకు ముఖ్యఅతిథిగా పాల్గొన్న పీవీఎల్ మాట్లాడుతూ ప్రతి ఇంట్లోనూ ఫ్యాన్ తిరుగుతుందన్నారు. ప్రతి వ్యక్తి హృదయంలో సీఎం జగన్ గూడుకట్టుకున్నారని చెప్పారు. జగన్ మోహన్ రెడ్డి నాలుగున్నరేళ్ల పాలనలో ప్రజలు స్వర్ణయుగాన్ని చూశారన్నారు. విప్లవాత్మక మార్పులతో రాష్ట్రం ప్రగతి పథంలో పయనిస్తోందన్నారు. పేద ప్రజలు, రాష్ట్ర అభివృద్ధిని కుంటుపడనివ్వకుండా ప్రజలు తమ ఓటు హక్కుతో సద్వినియోగం చేసుకోవాలని పీవీఎల్ పిలుపునిచ్చారు. రైతులకు, నిరుద్యోగులకు, మహిళలకు అనేక పథకాలు అమలు జేస్తున్న జగన్ మళ్లీ సీఎం అయ్యేందుకు ఫ్యాన్ గుర్తుపై ఓట్లు వేయాలని కోరారు. కార్యక్రమంలో మండల వ్యవసాయ సలహా కమిటీ చైర్మ న్ నంద్యాల సీతారామయ్య, గ్రామ వైసీపీ అధ్యక్షులు మెంటే లక్ష్మణరావు, మోటుపల్లి సూర్యారావు, తొంటా చిన కృష్ణ, చిట్టిబొమ్మ లక్ష్మీనారాయణ, మెంటే రామారావు, ముక్కు చంటి, యాళ్ల రవి, మోటుపల్లి సత్తిబాబు, అడబాల శ్రీనివాసరావు, బంటుమిల్లి సురేష్, నూకల సత్యనారాయణ, మెంటే బుజ్జి, పలువురు మహిళలు, యువకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

ముస్లింలకు జగన్ ప్రభుత్వం అండ

ఆకివీడు: రాష్ట్రంలో ముస్లింలకు ముఖ్యమంత్రి వైఎస్.జగన్ మోహన్ రెడ్డి అండగా ఉన్నారని డీసీసీబీ చైర్మన్ పీవీఎల్.నర్సింహరాజు చెప్పారు. స్థానిక షాదీఖానా వద్ద రూ. 9 లక్షల వ్యయంతో నిర్మించనున్న సీసీ రోడ్డు ప్రాంతాన్ని శుక్రవారం ఆయన పరిశీలించారు. పనుల ప్రారంభానికి చిన్న మస్జిద్ హాఫిసాబ్ ముస్లిం గురువు ప్రార్థనలు చేశారు. కార్యక్రమంలో ముస్లిం వెల్ఫేర్ అసోసియేషన్ కార్యదర్శి ఎండీ. బిలాల్, ప్రతినిధులు ఎస్కే. ఆరీఫ్,ఎండీ. ఆలీ, మోతీ, రాజా, హామీదీ, ఆతీఫ్, షాజిద్, షకీల్, బాబ్జీ, సాజిద్, నయీమ్, అజాజ్, నగర పంచాయతీ చైర్‌పర్సన్ జామి హైమావతి, వైస్‌చైర్మన్లు పుప్పాల పండు, వంగా జ్యోత్స్న, విప్ పడాల శ్రీనివాసరెడ్డి, పట్టణ అధ్యక్షులు అంబటి రమేష్, కౌన్సిలర్లు ఎండీ. అష్రఫ్ ఉన్నీస్సా, నిమ్మల నాగు, మోటుపల్లి కుమారి, మాధవి, మెప్మా అధ్యక్షురాలు మోరా జ్యోతి, మన్నే లలితాదేవి, ఎండీ.జక్కీ, గుండుగొలను సావిత్రీ, ఎస్కే. హుస్సేన్, యర్రా కేశవ, పాల్గొన్నారు.

విద్యార్థులకు మేలు చేసింది వైఎస్సార్ సీపీ ప్రభుత్వమే



ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్‌ను కలిసి కృతజ్ఞతలు చెబుతున్న నామన శివ, తదితరులు

భీమవరం: విద్యార్థులకు మేలు చేసింది తమ వైఎస్సార్ సీపీ ప్రభుత్వమే నని రాష్ట్ర ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ అన్నారు. పశ్చిమ గోదావరి జిల్లా పార్టీ విద్యార్థి విభాగం జిల్లా కార్యదర్శిగా నియమితులైన నామన శివ వీరభద్రరావు (నాని) శుక్రవారం రాత్రి స్థానిక క్యాంప్ కార్యాలయంలో రాష్ట్ర ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ ను కలిసి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి విద్యార్థులకు ఉన్నత భవిష్యత్తును కల్పించే దశగా చర్యలు తీసుకోవడం జరిగింది అన్నారు. విద్యార్థులు చదువు భారం తల్లిదండ్రులపై పడకుండా అమ్మ ఒడి, జగనన్న విద్యా దీవెన, పూర్తి ఫీజు రియంబర్స్మెంట్, జగనన్న విదేశీ విద్య, విద్యా కానుక లాంటి అనేక సంక్షేమ పథకాలను కేవలం విద్యార్థుల కోసమే వేల కోట్ల నిధులతో అమలు చేశారని అన్నారు. అంతేకాకుండా నాడు నేడు పథకంలో ప్రభుత్వ పాఠశాలలను కార్పొరేట్ స్థాయికి మించి అన్ని మౌలిక వసతులతో అభివృద్ధి చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర యువత ప్రధాన కార్యదర్శి నా మన మహేష్, భీమవరం మండల జెసిఎస్ కన్వీనర్ కోమటి రాంబాబు, పార్టీ గ్రామ అధ్యక్షులు శిరిగినీడి ప్రసాద్, గూడపాటి పెద్దిరాజు తదితరులు పాల్గొన్నారు.

యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలి



ఉండిలో ఎన్నికల నిర్వహణపై అధికారులతో మాట్లాడుతున్న జేసీ ప్రవీణ్‌ఆదిత్య

ఉండి: ఎన్నికల నిర్వహణలో అధికారుల అప్రమత్తంగా ఉండాలని జిల్లా జాయింట్ కలెక్టర్ సీవీ ప్రవీణ్‌ఆదిత్య అన్నారు.శుక్రవారం ఎన్నికల నిర్వహణపై ఉండి జెడ్పీ హైస్కూల్‌లో ప్రిసైడింగ్,సహాయ ప్రిసైడింగ్(పీఓ,ఏపీఓ) అధికారులకు రెండు రోజుల శిక్షణా కార్యక్రమాన్ని జేసీ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈవీఎం, వీవీ ప్యాడ్ పనితీరుపై వివరాలు తెలిపారు. అలాగే మాక్‌పోల్ నిర్వహణ యొక్క ప్రాముఖ్యతను వివరించారు. అధికారుల విధులు పూర్తిస్థాయిలో తెలుసుకోవాలని అనుమానాలుంటే స్థానిక నోడల్ అధికారిని సంప్రదించాలని సూచించారు.అదే విధంగా ఎన్నికల ఖర్చుల రకాలు,ఫ్లైయింగ్ స్క్వాడ్, స్టాటిక్ సర్వలెన్స్, వీడియో సర్వలెన్స్, వీడియో వ్యూయింగ్, ఎక్సైజ్, కౌంటింగ్ తదితర బృందాలు నిర్వహించాల్సిన విధులను వివరించారు.అభ్యర్థుల ఖర్చులకు సంబంధించిన వివరాలు ఎప్పటికప్పుడు రిజిస్టర్‌లో నమోదు చేయాలని సూచించారు.నోటిఫికేషన్ జారీ, అభ్యర్థుల నామినేషన్ల ప్రక్రియ, పోలింగ్, లెక్కింపు తదితర వివరాలను జేసి వివరించారు. ఈ కార్యక్రమంలో డీపీఓ ఆర్ విక్టర్, ఎంపీడీవోలు ఎస్ రవీంద్ర, ఎంవీ భాస్కర్ , వీ రామకృష్ణ, డీటీ ఎస్‌వీఎస్ నాయుడు, యండీ జహంగీర్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజలకు మేలు చేయడమే ముఖ్యమంత్రి జగన్ లక్ష్యం



ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్‌ను కలిసిన నాయకులు

భీమవరం: ప్రజలకు మేలు చేయడమే ముఖ్యమంత్రి జగన్ లక్ష్యం అని, పదవులు పొందిన వారు బాధ్యతగా పనిచేసి ప్రజల్లో మంచి పేరు తెచ్చుకోవాలని రాష్ట్ర ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ అన్నారు. వైఎస్సార్ సీపీ టీయుసీ రాష్ట్ర కార్యదర్శిగా నియమితులైన ఇంటి సత్యనారాయణ, జిల్లా అధ్యక్షుడిగా నియమితులైన మారోజు గణేష్, ఉపాధ్యక్షుడిగా నియమితులైన పంపన గోపీలు శుక్రవారం రాత్రి స్థానిక క్యాంపు కార్యాలయంలో రాష్ట్ర ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్‌ను కలిసి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్ మోహన్‌రెడ్డి ధర్మ పాలన చేస్తున్నారని, అయితే చంద్రబాబు ఆయన కూటమి ముఖ్యమంత్రి జగన్ మోహన్‌రెడ్డి ధర్మ పాలనను అడ్డుకుంటున్నారి తెలిపారు. ప్రతి అర్హులైన కుటుంబానికి ఆర్థిక భరోసాగా నవరత్న పథకాలను ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి అమలు చేస్తున్నారని తెలిపారు.

జగన్ పాలనలో అన్ని గ్రామాల్లో మౌలిక వసతులు



బొండాడ గ్రామంలో సీసీ రహదారి నిర్మాణానికి శంకుస్థాపన చేస్తున్న పీవీఎల్

కాళ్ల: ముఖ్యమంత్రి జగన్ మోహన్‌రెడ్డి పాలనలో అన్ని గ్రామాల్లో మౌలిక వసతులు పూర్తి స్థాయిలో ఏర్పాటు చేస్తున్నారని డీసీసీబీ చైర్మన్ పీవీఎల్ నరసింహారాజు తెలిపారు. కాళ్ల మండలం బండ గ్రామంలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటుందని అన్నారు. బొండాడ గ్రామంలో హరిచంద్రపురంలో స్థానికుల సమస్యల దృష్టిలో పెట్టుకొని సర్పంచ్ మన్నే వరలక్ష్మి నాగరాజు ఆధ్వర్యంలో జెడ్పీ నిధులు రూ.15 లక్షలతో సీసీ రహదారిని నిర్మిస్తున్నామని తెలిపారు. అదేవిధంగా గ్రామంలో స్మశాన వాటిక అభివృద్ధికి పంచాయతీ నిధులతో చర్యలు తీసుకుంటున్నామన్నారు. ప్రజాశ్రేయస్సు లక్ష్యంగా ప్రజలకు సంక్షేమం అందించడంతోపాటు అభివృద్ధికి పెద్దపీట వేస్తున్న జగన్ మోహన్ రెడ్డిని ముఖ్యమంత్రిగా నిలబెట్టుకోవాలని కోరారు. ఉండి నియోజకవర్గంలో వైఎస్సార్ సీపీ జెండా ఎగుర వేయడం ఖాయమని స్పష్టం చేశారు. జెడ్పీటీసీ పచ్చిగోళ్ళ సోమేశ్వరరావు, ఉండి ఏఎంసీ మాజీ చైర్మన్ మన్నే నాగరాజు, మన్నే శ్రీనివాసు, పెనుమత్స రంగరాజు, మన్నే సోమేశ్వరరావు, మందపాటి రవి, కందుల ప్రభాకర్, తానుకొండ వెంకటేశ్వరరావు, కట్ట సుబ్బయ్య, శనపతి వెంకటేశ్వరరావు, చిత్తలూరి కేశవరావు, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

జగన్‌ను సీఎం చేయడానికి మేము సిద్ధం



జువ్వలపాలెంలో మేము సిద్ధం అంటూ నినాదాలు చేస్తున్న వైఎస్సార్ సీపీ నాయకులు

కాళ్ల: జగన్‌మోహన్‌రెడ్డిని రెండోసారి ముఖ్యమంత్రిని చేయడానికి మేము సిద్ధం అంటూ మండలంలో పలు గ్రామాల్లో వైఎస్సార్‌సీపీ నాయకులు సిద్ధమయ్యారు. ఈ మేరకు శుక్రవారం జువ్వలపాలెం,పేద అమిరం గ్రామంలో వైఎస్సార్ సీపీ నాయకులు మేము సిద్ధం, మా వార్డు సిద్ధమంటూ ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వేగేశ్న జయ రామకృష్ణంరాజు మాట్లాడుతూ మళ్లీ జగనన్న ముఖ్యమంత్రి కావడం తథ్యమన్నారు. కట్టారి లక్ష్మీపతి రాజు, ముదుండి సురేష్, గుర్రం బెనహర్, జవ్వాది సత్యనారాయణ, ముదిండి రామకృష్ణారాజు, కందుల శివాజీ, డొక్కు సుబ్రహ్మణ్యం, ఇళ్ల హరికృష్ణ, దాసి సంసోను, వలంటీర్లు గృహసారథులు పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

గ్రామాభివృద్ధిలో సర్పంచ్ సేవలు



బొండాడ పేట సర్పంచ్ సత్యనారాయణను సత్కరిస్తున్న జగనన్న కాలనీవాసులు

కాళ్ల: గ్రామాభివృద్ధిలో గ్రామ సర్పంచ్ సేవలు ప్రధాన భూమిక పోషిస్తాయని జెడ్పీటీసీ పచ్చిగోళ్ళ సోమేశ్వరరావు తెలిపారు. బొండాడపేట గ్రామంలో గ్రామ సర్పంచ్ గోళ్ళ సత్యనారాయణకు సత్కార కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా జెడ్పీటీసీ సోమేశ్వరరావు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి పరిపాలనలో గ్రామంలో గ్రామ అభివృద్ధికి, జగనన్న కాలనీ ఏర్పాటుకు సర్పంచ్ సత్యనారాయణ ఎంతో కృషి చేశారన్నారు. ఆయన సేవలను గుర్తించి కాలనీవాసులు సత్కరించడం అభినందనీయం అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ సత్యనారాయణ, పెనుమత్సరంగరాజు, గ్రామ పెద్దలు పార్టీ నాయకులు జగనన్న కాలనీవాసులు పాల్గొన్నారు.

గ్రామాల్లో రోడ్ల నిర్మాణం



యనమదుర్రులో సీసీ రోడ్డుకు శంకుస్థాపన చేస్తున్న దృశ్యం

భీమవరం అర్బన్: గ్రామాల అభివృద్ధే ధ్యేయంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి పాలన సాగిస్తున్నారని సర్పంచ్‌లు బూరబత్తుల రామ్మూర్తి, జుత్తిగ కనకదుర్గా వరప్రసాద్ అన్నారు. భీమవరం మండలంలోని యనమదుర్రు గ్రామంలో రూ. 30 లక్షల నిధులతో నిర్మించే సీసీ రోడ్డుకు, అనాకోడేరు గ్రామంలో పలు అభివృద్ధి పనులకు శుక్రవారం శంకుస్థాపనలు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి కుటుంబాన్ని ఆర్థికంగా బలోపేతం చేసేందుకు సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారన్నారు. ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ గ్రామంలో ఏ సమస్య వచ్చినా వెంటనే పరిష్కరిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ తిరుమల విజయరామ్, బద్ధా శాంతారామ్, మాజీ ఉప సర్పంచ్ అల్లూరి రవికుమార్ రాజు, యర్రంశెట్టి కృష్ణమూర్తి, పెచ్చెట్టి సత్యనారాయణ, స్కూల్ పేరెంట్స్ కమిటీ చైర్మన్ గూడపాటి మిల్టన్ తదితరులు పాల్గొన్నారు.

వస్తువుల కొనుగోలుపై అవగాహన అవసరం

భీమవరం: వినియోగదారులంతా సరసమైన ధరలకు నాణ్యమైన వస్తువులు కొనుగోలు చేసుకునే విధంగా అవగాహన పెంచుకోవాలని జిల్లా పౌరసరఫరా అధికారిణి ఎస్. సరోజ అన్నారు. శుక్రవారం భీమవరం ఛాంబరు ఆఫ్ కామర్స్ భవనంలో నిర్వహించిన ప్రపంచ వినియోగదారుల హక్కుల దినోత్సవంలో ఆమె మాట్లాడారు. వినియోగదారుల హక్కులపై పూర్తి అవగాహన కలిగి ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖాధికారి ఆర్ వెంకటరమణ, తూనికలు, కొలతల శాఖాధికారి నాగరాజారావు, పౌర సరఫరాల సంస్థ అసిస్టెంటు మేనేజరు మహమ్మద్ ఇబ్రహీం, పివిఎస్ గోపాలకృష్ణంరాజు, మేళం దుర్గా ప్రసాద్, వి కరుణాకర్, జిఎస్ఆర్ శంకర్, చెరుకువాడ రంగసాయి తదితరులు పాల్గొన్నారు.